నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

మంగళవారం 20 జూన్ 2023 | TUESDAY, JUNE 20, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES

## ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యం

- తొమ్మిదో విడుత కింద జిల్లాలో 44 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం
- ఒక్క రోజే 6 లక్షల మొక్కలు నాటాం
- హరితహారంలో రాష్ట్రస్థాయి ఉత్తమ కార్పొరేషన్ అవార్డు
- 21న కేబుల్ బ్రిడ్జి ప్రారంభం
- హాజరుకానున్న మంత్రి కేటీఆర్
- విజయవంతం చేయాలి
- మంత్రి గంగుల కమలాకర్

.. 2లో



కార్పొరేషన్ : కేబుల్ బ్రిడ్జి సమీపంలో మొక్క నాటి నీరు పోస్తున్న మంత్రి గంగుల, కలెక్టర్ ఆర్వీ కర్ణన్, మేయర్ సునీల్‌రావు

## జీవకోటికి చెట్టే ఆధారం

- గ్రీన్ చాలెంజ్‌లో విరివిగా మొక్కలు నాటాలి
- వాటిని నాటి సంరక్షిస్తున్న వారికి అభినందనలు
- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- గంగాధరలో తెలంగాణ హరితోత్సవం

.. IVలో

గంగాధరలో మొక్క నాటుతున్న చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్



## పచ్చని పండుగ



- ఊరూరా ఘనంగా హరితోత్సవం
- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు
- మొక్కలు నాటి నీళ్లు పోసిన ప్రముఖులు
- వన సంరక్షకులకు ఘన సన్మానం
- కరీంనగర్‌లో పాల్గొన్న మంత్రి గంగుల, కలెక్టర్ కర్ణన్
- గంగాధరలో ఎమ్మెల్యే రవిశంకర్, హుజూరాబాద్‌లో మండలి విప్ కౌశిక్‌రెడ్డి హాజరు

.. 12లో

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి పల్లె, గ్రామం, పట్టణాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే స్థలాలను ముగ్గులు వేసి అందంగా ముస్తాబు చేశారు. ప్రముఖులు పాల్గొని మొక్కలు నాటి, నీళ్లు పోశారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ఏటా విజయవంతంగా నిర్వహిస్తుండడంతో పచ్చదనం పెరిగిందని ఈ సందర్భంగా వారు వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని పిలుపునిచ్చారు. కాగా, కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్ ఆర్వీ కర్ణన్, గంగాధర మండలకేంద్రంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, హుజూరాబాద్ పట్టణంలో మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పాల్గొని మొక్కలు నాటారు.

**- కరీంనగర్, జూన్ 19(నమస్తే తెలంగాణ)**



హుజూరాబాద్ టౌన్ : కళాశాల ఆవరణలో మొక్క నాటి నీరుపోస్తున్న మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి. చిత్రంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులు

## హరితహారం దేశానికే ఆదర్శం

- 273 కోట్ల మొక్కలు నాటిన ఘనత తెలంగాణ సర్కారుదే
- రాష్ట్రంలో 7.7 శాతం పచ్చదనం పెంపు
- మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి
- హుజూరాబాద్‌లో హరితోత్సవం

.. 10లో

## సకల వసతుల సర్కారు విద్య




### విద్యారంగంలో విప్లవం

- స్వరాష్ట్రంలో రాష్ట్ర సర్కారు ప్రత్యేక దృష్టి
- ఎడ్యుకేషన్ హబ్‌గా ఉమ్మడి జిల్లా
- జిల్లాకో మెడికల్ కాలేజీ.. నాలుగు జిల్లాల్లో 550 సీట్లు
- 'మన ఊరు -మన బడి'తో సమూలమార్పులు
- కోట్లాది రూపాయలతో పాఠశాలలకు కొత్త రూపు
- కార్పొరేట్‌కు దీటుగా వసతులు.. ఇంగ్లిష్ మీడియం బోధన
- సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు
- నేడు విద్యా దినోత్సవం

..మధ్యపేజీలో



శిథిలావస్థకు చేరిన భవనాలు.. ప్రహరీలు లేక ఆవరణలో సంచరించే పశువులు, పందులు.. భయంభయంగా చదువులు.. మూత్రశాలలు లేక బాలికల అవస్థలు.. వంట గది లేక మధ్యాహ్న భోజనం వండేందుకు ఇక్కట్లు.. తాగునీటి వసతి లేక తిప్పలు.. విద్యుత్ సౌకర్యం లేక తరగతి గదుల్లో చీకట్లు.. ఇలా నాడు పాలకుల నిర్లక్ష్యం, వసతుల లేమితో కుదేలైన విద్యారంగం, స్వరాష్ట్రంలో బలోపేతమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో జీవం పోసుకున్నది. కోట్లాది రూపాయల నిధులతో సకల వసతులు సమకూర్చుకొని కార్పొరేట్‌కు దీటుగా తయారైంది. 'మన ఊరు– మన బడి'తో ఎవరూ ఊహించనంతగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారగా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నది. ఇంకా ఇంగ్లిష్ మీడియంతోపాటు డిజిటల్ బోధన అందిస్తుండగా, ఏటా ఉత్తీర్ణత శాతం పెరుగుతున్నది. ఫలితంగా ఏయేటికాయేడు ప్రవేశాల కోసం పోటీ నెలకొంటున్నది. మరోవైపు ఈ తొమ్మిదేండ్ల కాలంలో పెద్ద ఎత్తున గురుకులాలు, కేజీబీవీలు, ఇంటర్, డిగ్రీ గురుకుల కాలేజీలు ఏర్పాటయ్యాయి. జూనియర్, డిగ్రీ కాలేజీల్లోనూ మౌలిక వసతులు సమకూరాయి. కొత్తగా నాలుగు జిల్లాలో వైద్య కళాశాలలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా ఉమ్మడి జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా మారి, కేజీ టూ పీజీ దాకా ఇక్కడే చదువుకునే అవకాశం ఏర్పడింది. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవం నిర్వహిస్తుండగా, విద్యారంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులపై 'నమస్తే' కథనం..

**- కరీంనగర్, జూన్ 19(నమస్తే తెలంగాణ)**

